

www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

తెలంగాణ దిక్సూచి

గురువారం । 26 । మార్చి । 2026




# అక్రమ ఇసుక తవ్వకాలపై కొరడా

- అక్రమ రవాణా నియంత్రణకు పటిష్ట చర్యలు
- జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

**మహబూబ్ నగర్,అక్షిత ప్రతినిధి:** జిల్లాలో ఇసుక అక్రమ తవ్వకాలు, అక్రమ రవాణా నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

ఆదేశించారు. బుదవారం కలెక్టర్ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించిన జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించి ఇసుక బుకింగ్, సరఫరా,ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించి ఆదేశాలు జారీ చేశారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ మండలాల వారీగా మన ఇసుక వాహనం ద్వారా ఇసుక బుకింగ్, కూపన్లు ఆన్లైన్,ఆఫ్‌లైన్‌లో జారీ సరఫరాపై సమీక్ష నిర్వహించారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏప్రిల్ 1 నుండి నూరు శాతం మన ఇసుక వాహనం ద్వారా ఆన్లైన్ ద్వారా మాత్రమే సరఫరా చేయాలని ఆదేశించారు. గతంలో తనిఖీ కమిటీ గుర్తించిన 16 రీచ్ లలో బాగంగా రెండు మాత్రమే ఇసుక బుకింగ్ కు నడుపబడుతున్నట్లు అధికారులు మిగతా 2లో..

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణను సమర్థవంతంగా అమలు చేయాలి

8లో..



గ్రామ సభలు ఏర్పాటు చేయుటకు ప్రణాళికలు సిద్ధం చేయాలి

జిల్లా కలెక్టర్ దీపక్ తివారి







# భైంసాలో ఇంధన కల్లోలం

- పెట్రోల్-గ్యాస్‌కు అర్ధరాత్రి క్యూలు
- బంకుల్లో “నో స్టాక్” బోర్డులు
- గ్యాస్ ఏజెన్సీల వద్ద ప్రాథమిక సౌకర్యాల లేమి
- వదంతులపై పోలీసుల హెచ్చరిక

**నిర్మల్, అక్షిత బ్యూరో:** భైంసా పట్టణంలో పెట్రోల్, డీజిల్ మరియు ఎల్పీజీ గ్యాస్ సరఫరాపై నెలకొన్న అనిశ్చితి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. ఇంధన కొరతపై వ్యాపిస్తున్న వదంతులు ప్రజల్లో ఆందోళన కలిగించగా, అర్ధరాత్రి నుంచే బంకులు, గ్యాస్ ఏజెన్సీల వద్ద పొడవాటి క్యూలు కనిపిస్తున్నాయి. పెట్రోల్, డీజిల్ కొరత ఉంటుందన్న భయంతో మంగళవారం రాత్రి నుంచే వాహనదారులు పెట్రోల్ బంకుల వద్ద బారులు తీరారు. పట్టణంలోని ఐదు బంకుల్లో మూడు బంకులు “నో స్టాక్” బోర్డులు ఏర్పాటు చేయడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. ప్రస్తుతం కేవలం రెండు బంకుల్లో మాత్రమే ఇంధనం లభ్యమవుతుండగా, అక్కడ భారీగా క్యూలు కొనసాగుతున్నాయి.

ఉగాది పండుగ కారణంగా ట్యాంకర్ల రాక ఆలస్యమైందని అధికారులు చెబుతున్నప్పటికీ, ముందస్తు ప్రణాళిక లోపమే ఈ పరిస్థితికి కారణమని ప్రజలు మిగతా 2లో..

# పెండింగ్ కేసుల సత్వర పరిష్కారమే లక్ష్యం

- కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ నెలవారి నేర సమీక్షా సమావేశం
- పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం



**కరీంనగర్, అక్షిత బ్యూరో:** కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం అధ్యక్షతన నెలవారి నేర సమీక్షా సమావేశం కమీషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలునందు నిర్వహించారు. ఈ సమావేశంలో అధికారులు అందరూ తమ పరిధిలోని పెండింగ్ కేసుల డైరీలను సమర్పించి, కేసుల పురోగతిని వివరించారు. కమీషనరేట్ లోని శాంతిభద్రతలు తీసుకోవలసిన చర్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్బంగా సీపీ మాట్లాడుతూ 2024 వరకు పెండింగ్‌లో ఉన్న పాత కేసులు మరియు ఈ ఏడాది నమోదైన తీవ్రమైన నేరాల ప్రస్తుత స్థితిగతులను సమీక్షించారు. ముఖ్యంగా ఆస్తి సంబంధిత నేరాలు, మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు, మరియు పోక్సో చట్టం కింద నమోదైన కేసుల్లో దర్యాప్తును వేగవంతం చేయాలని అధికారులను, సీపీ ఆదేశించారు. సైబర్ క్రైమ్ రిపోర్టింగ్, ‘సీఐఆర్’ పోర్టల్ వినియోగం మరియు సీసీటీవీ కెమెరాల జియో-ట్యాగింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రజల నుండి వచ్చే ఆన్‌లైన్ ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సీపీ అధికారులకు సూచించారు. ఎన్ డిపిఎస్ చట్టం కింద డ్రగ్స్ నియంత్రణ, ఇసుక అక్రమ రవాణా, మరియు పీడీఎస్ బియ్యం స్మగ్లింగ్‌పై కఠినంగా వ్యవహరించాలని మిగతా 2లో..

# రోగులకు మెరుగైన వైద్య సేవలు

- వరంగల్ సికేఎం ప్రసూతి ఆసుపత్రిని సందర్శించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్, అక్షిత బ్యూరో:** వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద బుధవారం వరంగల్‌లోని సీకేఎం ప్రసూతి ఆసుపత్రిని సందర్శించారు. ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలు, రోగులకు కల్పిస్తున్న సౌకర్యాలను మిగతా 2లో..



# అక్రమ ఇసుక తవ్వకాలపై కొరడా

మొదటి పేజీ తరువాయి..

వివరించారు. ఇందులో అడ్డాకల్ మండలం కన్మనూర్, మూసాపేట మండలం పోల్కాంపల్లిలో ఇసుక రీచ్‌ల నుండి మన ఇసుక వాహనం ద్వారా ఇసుక బుకింగ్ సరఫరా చేస్తున్నట్లు అధికారులు వివరించారు మిగతా 14 ఇసుక రీచ్ లను ఆన్లైన్ బుకింగ్ ద్వారా నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు మండల స్థాయిలో తహశీల్దార్ లు,పోలీస్ అధికారులు క్షేత్ర స్థాయిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. తనిఖీల్లో అక్రమ ఇసుక రవాణా స్వాధీనం, అక్రమ ఇసుక డంప్‌ల వివరాలు, అక్రమ రవాణా లో పట్టుకున్న లారీలు, ట్రాక్టర్లు, అలాగే అక్రమ ఇసుక తవ్వకాలపై విధించిన జరిమానాలపై సమగ్ర సమాచారం ఇసుక వాట్సప్ గ్రూప్ లో వివరాలు పోస్ట్ చేయాలని తహశీల్దార్‌లను ఆదేశించారు.

ఇకపై అన్ని ఇసుక బుకింగ్‌లు తప్పనిసరిగా ఆన్‌లైన్ ద్వారానే జరగాలని ఆమె స్పష్టం చేశారు. వచ్చే సారి నిర్వహించే జిల్లా స్థాయి ఇసుక సమీక్ష సమావేశానికి ప్రతి తహసీల్దార్ తమ మండలాల్లో జరిగిన ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ బుకింగ్‌ల వివరాలు, అక్రమ ఇసుక తవ్వకాలపై తీసుకున్న చర్యలు, స్వాధీనం చేసిన వాహనాల వివరాలతో సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. మీడియాలో ఇసుక పై వచ్చిన నెగిటివ్ వార్తలపై పరిశీలించి ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని, సంబంధిత తహశీల్దార్లు, పోలీస్ ఇన్స్పెక్షన్ టీంలు, వాటిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. సమస్యాత్మక ఇసుక రీచులలో సీసీ టీవీ కెమెరాలను పెట్టాలని, నిఘాను మరింత కట్టుదిట్టం చేయాలని అన్నారు.

ఇందిరమ్మ ఇళ్లకు కావలసిన ఇసుకను, తహశీల్దార్లు వారి మండలాలలో ఎన్ని ఇండ్లు ఉన్నాయి వాటికి ఎంత ఇసుక కావాలి, సరైన సమాచారం తీసుకోవాలని అన్నారు. దానికి అనుగుణంగా ఇసుకఅనుమతులు ఇవ్వాలన్నారు. ఇసుక బుకింగ్,సరఫరా పై ఫిర్యాదుల సెల్ ఏర్పాటు చేయాలని,వచ్చే ఫిర్యాదులు పరిశీలించి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఇంచార్జి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి హరి ప్రియ, అదనపు ఎస్పి ఎన్ బి.రత్నం, జడ్ పిసిఈఓ ఇంచార్జ్ డిపిఓ వెంకట రెడ్డి, ఆర్ డిఓ ఈ. నవీన్, జిల్లా మైన్స్ శాఖ ఏ డి.గోవింద రాజులు, అధికారులు, తహశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు

మొదటి పేజీ తరువాయి..

కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివిధ వార్డులను సందర్శించి, రోగులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఫిర్యాదు పెట్టెను పరిశీలించి, అందులో నమోదైన ఫిర్యాదులను సమీక్షించారు.

రోగులకు అందిస్తున్న ఆహారం నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించిన కలెక్టర్, పౌష్టికాహారం సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అదేవిధంగా ఆసుపత్రిలో పరిశుభ్రత, ఔషధాల లభ్యత, వైద్య సేవల నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. అందిన ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకుని, రోగులకు మెరుగైన సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీఓ ఉమారాణి, జిల్లా వెనుకబడిన వర్గాల అభివృద్ధి అధికారి పుష్పలత, సీకేఎం ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ లక్ష్మీ దేవి, మహాత్మా గాంధీ ఆసుపత్రి వైద్యాధికారి హరిచంద్ర రెడ్డి, వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

# పెండింగ్ కేసుల సత్వర పరిష్కారమే లక్ష్యం

మొదటి పేజీ తరువాయి..

అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.రోడ్డు ప్రమాదాల నివారణకు వాహన తనిఖీలు ముమ్మరం చేయాలని, ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సక్రమంగా నిర్వహించాలని సూచించారు. కలెక్టర్ ప్రజావాణి మరియు పోలీస్ కమిషనరేట్ ప్రజావాణి ద్వారా వచ్చే దరఖాస్తులను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని తెలిపారు. ఈ సమావేశంలో ట్రైనీ ఐపీఎస్ సోహం సునీల్, అదనపు డీసీపీలు వెంకటరమణ, భీంరావు, ఏసీపీలు వేణుగోపాల్, శ్రీనివాస్ జి, విజయ కుమార్, వెంకటస్వామి, మాధవి, యాదగిరిస్వామి, సతీష్ లతోపాటు సీఐలు మరియు ఎస్ఐలు పాల్గొన్నారు.

# భైంసాలో ఇంధన కల్లోలం



మొదటి పేజీ తరువాయి..

ఆరోపిస్తున్నారు. ఒక పెట్రోల్ బంక్ యజమాని వద్ద సుమారు 8 వేల లీటర్ల నిల్వ ఉందని, కొరత లేదని చెబుతున్నప్పటికీ, స్పష్టమైన సమాచారం లేక ప్రజలు గందరగోళానికి గురవుతున్నారు.

ఇదిలా ఉండగా, ఎల్పీజీ గ్యాస్ కోసం కూడా ప్రజలు తీవ్ర






ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మైత్రి, కృప గ్యాస్ ఏజెన్సీ కార్యాలయం ముందు అర్ధరాత్రి నుంచే సిలిండర్ల కోసం పొడవాటి క్యూలు కనిపిస్తున్నాయి. తాగునీరు వంటి కనీస సౌకర్యాలు కూడా లేక ప్రజలు గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోంది.

"రోజువారీ పనులు చేసుకోవాలా, గ్యాస్ కోసం క్యూలో నిలబడాలా?" అంటూ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్యాస్ సరఫరాను వెంటనే మెరుగుపరచాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్‌ను కోరుతున్నారు. ఇక మరోవైపు, జిల్లా పోలీస్ అధికారులు ప్రకటన విడుదల చేస్తూ జిల్లా పరిధిలో పెట్రోల్, గ్యాస్ కొరత లేదని స్పష్టం చేశారు. వదంతులు వ్యాప్తి చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు అపోహలను నమ్మవద్దని, శాంతి భద్రతలకు సహకరించాలని కోరారు. అయితే నేలమీద పరిస్థితులు మాత్రం భిన్నంగా ఉండటంతో ప్రజల్లో ఇంకా ఆందోళన కొనసాగుతోంది. వెంటనే సరఫరా వ్యవస్థను మెరుగుపరచాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# సింహద్వారం భక్తి విశ్వాసానికి ప్రతీక

**ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి**

**దేవుని గుడి తండాలో వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం దేవాలయ సింహద్వారం ప్రారంభోత్సవం**

**ప్రత్యేక పూజలలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**

**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:** దేవాలయ సింహధ్వారం అనేది దేవాలయానికి ప్రవేశ ద్వారం మాత్రమే కాదని,అది మన భక్తి,విశ్వాసం మరియు సంప్రదాయాలకు ప్రతీకని ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం దేవుని గుడితండాలో శ్రీ లక్ష్మీఅలివేలుమంగా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ సింహద్వార ఆవిష్కరణ మరియు కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజకార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ సర్పంచులు తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి, శేఖర్ పంతులు, దేవుని గుడితండా సర్పంచ్ సుజాత హన్మంత్ నాయక్,పోమాల్ పల్లి సర్పంచ్ స్వప్న భూపాల్ రెడ్డి,ఇప్పలపల్లి సర్పంచ్ జంగయ్య,మాజీ సర్పంచ్



ఆంజనేయులు,మాజీ ఎంపిటిసి రాంచదర్, ఉపసర్పంచులు రవి నాయక్, జ్యోతి నరేందర్ రెడ్డి, నాయకులు బద్రునాయక్, నరేందర్, రామకృష్ణ హన్మంత్, శ్రీను, రతన్, దేవునిగుడి తాండ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో పెట్రోల్, డీజిల్ కొరత లేదు - వదంతులను నమ్మవద్దు

**- జిల్లా ఎస్పీ నితికా పంత్**

**ఆసిఫాబాద్, అక్షిత బ్యూరో:** జిల్లాలో పెట్రోల్, డీజిల్ కొరత లేదని జిల్లా ఎస్పీ శ నితికా పంత్ బుధవారం విడుదల చేసిన ప్రకటనలో స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో ప్రచారంలో ఉన్న వదంతుల కారణంగా ప్రజలు ఆందోళనకు గురవుతూ, వాహనాల్లో ఫుల్ ట్యాంక్ నింపుకునేందుకు ఒకేసారి పెట్రోల్ బంకులకు వెళ్లడం వల్ల అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. జిల్లాలోని అన్ని పెట్రోల్ బంకులకు సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయని, సరఫరా కూడా నిరంతరంగా కొనసాగుతున్నదని పేర్కొన్నారు. ఎటువంటి కొరత పరిస్థితి లేదని, ప్రజలు అవసరానికి మించి ఇంధనం నిల్వ చేసుకోవడానికి ప్రయత్నించవద్దని



సూచించారు. అలా చేయడం వల్ల ఇతరులకు అసౌకర్యం కలుగుతుందని తెలిపారు.

సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలను నమ్మకూడదని, నిర్ధారించని సమాచారాన్ని ఇతరులకు పంపించడం ద్వారా గందరగోళం సృష్టించవద్దని ఎస్పీ తెలిపారు. సాధారణ అవసరాల మేరకే ఇంధనం వినియోగించుకోవాలని, ఎలాంటి భయభ్రాంతులకు గురికావద్దని జిల్లా ఎస్పీ కోరారు. జిల్లాలో శాంతిభద్రతలు కాపాడేందుకు పోలీసులు అప్రమత్తంగా ఉన్నారని, ఎటువంటి వదంతులు వ్యాప్తి చేస్తే లేదా ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే చర్యలు చేపడితే, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.



## ఇంటి నిర్మాణానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చేయూత

**కల్వకుర్తి, అక్షిత న్యూస్:** ఆమనగల్లు మున్సిపల్ పరిధిలోని 5వ నవచైతన్య కాలనీకి చెందిన ఈర్లపల్లి యాదమ్మ ఇంటి నిర్మాణానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఉప్పల వెంకటేష్ చేయూతనందించారు. బుధవారం ఆ వార్డు కౌన్సిలర్, ప్రముఖ సంఘ సేవకులు పాపిశెట్టి రాము స్లాబ్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా పాపిశెట్టి రాము మాట్లాడుతూ.. 5వ వార్డులోని పేదలను ఆదుకోవడమే లక్ష్యమని గూడు లేని నిరుపేదలకు చెందిన ఇండ్ల నిర్మాణానికి తన సహకారం ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వస్పుల సాయిలు, జంతుక కిరణ్, మాజీ ఎంపీటీసీ చలిచీమల యాదమ్మ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మల్లేష్, శ్రీను నాయక్, ఆనంద్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా సుంకిరెడ్డి జన్మదిన వేడుకలు

**కల్వకుర్తి, అక్షిత న్యూస్:** కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సిఓఓ,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మార్చాల గ్రామంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో భాగంగా గ్రామపంచాయతీ పారిశుధ్య సిబ్బందికి నిత్యాసర సరుకులు అందజేశారు. అనంతరం కేక్ కట్ చేసి,పండ్ల పంపిణీ చేశారు. ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో కల్వకుర్తి



నియోజకవర్గ వ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజల మన్నలను పొందుతూన్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అభిమానులు జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా కల్వకుర్తి మండలంలోని రఘుపతి పేట, తాండ్ర, తిమ్మరాసిపల్లి, జిల్లెల్ల, లింగసానిపల్లి, తర్నికల్,కుర్మిద్ద, ఎల్లికట్ట, వెంకటాపూర్ గ్రామాలతో పాటు అన్ని గ్రామాలలో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అభిమానులు జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.

## మావోయిస్టుల కుటుంబాన్ని ఆదుకుంటాం.

**- జిల్లా కలెక్టర్ హరిత**

**ఆసిఫాబాద్, అక్షిత బ్యూరో:** మాజీ మావోయిస్టు కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా సహాయ సహకారాలు అందించి అన్ని రకాలుగా ఆదుకుంటామని కలెక్టర్ హరిత అన్నారు. బుధవారం సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించిన జిల్లాస్థాయి కమిటీ సమావేశంలో ఎస్.పి. నితికా పంత్, సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మార్మత్, ఆసిఫాబాద్ ఆర్.డి.ఓ లోకేశ్వర్ రావుతో తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఆసిఫాబాద్ పట్టణం సందీప్ నగర్ కు చెందిన బోయిని నగేష్ అనే మాజీ మావోయిస్టు



కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకుంటామని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు మంజురికి చర్యలు తీసుకుంటామన్నారు. నాగేష్ సాగు చేస్తున్న ప్రభుత్వ భూమికి లావుని పట్టా మంజూరి కోసం ప్రభుత్వానికి నివేదికలు పంపిస్తామన్నారు. నగేష్ భార్యను మహిళా సంఘాల గ్రూపులో సభ్యురాలిగా చేర్పించి బ్యాంకు రుణం అందించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.. పదవ తరగతి వరకు చదివి మానేసిన నగేష్ కూతురును, పై చదువులు చదివేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమీక్ష సమావేశంలో డి. ఆర్. డి.ఓ. దత్తారావు, కలెక్టరేట్ పర్యవేక్షకులు జితేందర్, తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్పు, ఫీజు రియంబర్స్‌మెంటు వెంటనే విడుదల చేయాలి

**విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ ఉదయ్**

**ఆలేరు/ అక్షిత న్యూస్:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న 10వేల కోట్ల స్కాలర్ షిప్పులు, ఫీజు రియంబర్స్‌మెంటు నిధులను వెంటనే విడుదల చేయకపోతే ముఖ్యమంత్రిని రోడ్లపై తిరగనివ్వమని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ ఉదయ్ అన్నారు. విద్యార్థులకు రావాల్సిన ఉపకార వేతనాలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ పి డి ఎస్ యూ తెలంగాణ రాష్ట్ర కమిటీ మార్చ్ 26న అన్ని డిగ్రీ, ఇంజినీరింగ్, పీజీ, ప్రొఫెషనల్ కాలేజీల బందుకు పిలుపునిచ్చింది. ఈ బంద్ కరపత్రాలను ఆలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ముందు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉదయ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని రేవంత్ రెడ్డి సర్కార్ అధికారంలోకి వచ్చి 25 నెలలు గడిచిపోయింది, అధికారంలోకి వస్తే విద్యారంగానికి 15% నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు, పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేస్తామని ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం రెగ్యులర్గా నిధులను విడుదల చేస్తామని నమ్మ బలికింది. కానీ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి ఆయన దగ్గర నుండి ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లు విడుదల చేయడానికి మనసు రావడం లేదు. దాదాపు 10వేల కోట్ల పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్లు విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం బాకీ పడింది. ఈ నిధుల విడుదలకు విద్యార్థులు విద్యార్థి సంఘాలు విద్యాసంస్థల యాజమాన్యాలు దశలవారీగా ఉద్యమాలు నిర్వహిస్తున్నారు. ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్స్ కోసం పి డి ఎస్ యు అనేక ఉద్యమాలు నిర్వహించింది. జిల్లాల్లో కలెక్టరేట్లను, మంత్రుల ఇండ్లను, హైదరాబాదులో మినిస్టర్ క్వార్టర్ను ముట్టడించింది. పలు దపాలు ఛలో అసెంబ్లీ నిర్వహించి కేసులను సైతం ఎదుర్కొన్నది. 2026 జూలై మొదటి వారంలో 72 గంటల పాటు బందు నిర్వహించింది. ముఖ్యమంత్రి ఇంటిని ముట్టడించి నిర్బంధాన్ని ఎదుర్కొన్నది. ఎన్ని పోరాటాలు చేసినా ప్రభుత్వానికి



చలనం రావడం లేదు, ప్రభుత్వం ఇలాగే మొండిగా వ్యవహరిస్తూ విద్యార్థులను నిర్లక్ష్యం చేస్తే రేవంత్ రెడ్డి గారిని ఎక్కడికక్కడ రోడ్ల మీదకి రాకుండా అడ్డుకుంటామని పి డి ఎస్ యూ గా విజ్ఞప్తి చేస్తున్నాము, కాబట్టి ప్రభుత్వం వెంటనే బడ్జెట్లో విద్యారంగానికి, స్కాలర్షిప్లకు అధిక నిధులు కేటాయించాలని, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్కు ఇవ్వాల్సిన 218 కోట్ల పెండింగ్ నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తమ్మడి చరణ్, నర్సింహారెడ్డి, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెగావైద్య శిబిరాల ద్వారా పేదలకు సర్పంచ్ ఇందిరానరసయ్య అండగా నిలవడం అభినందనీయం

**మునగాల, అక్షిత న్యూస్:** నేడు మండల పరిధిలోని నర్సింహుల గూడెంగ్రామంలో విన్నూత్న సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సూర్యాపేట మరియు గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు పేద ప్రజలకి ఆరోగ్య పరీక్షలు ఉచితంగా నిర్వహించడంతద్వారా వాడవలసిన మందులు కూడా ఉచితంగా ఇవ్వడం జరిగింది. గ్రామ సర్పంచ్ కుంచంఇందిరానరసయ్య మాట్లాడుతూ ప్రజలకు గతంలో లయన్స్ క్లబ్ సూర్యాపేట వైద్య బృందంసహకారంతో కంటికి సంబంధించిన 300 మందికి కంటి పరీక్షలు జరిపి 35మందికి సర్జరీలు,170మందికి కళ్ళఅద్దాలు మందులు ఉచితంగా ఇవ్వడం జరిగిందిఈరోజు ఈక్యాంపు ద్వారా 406 మందికి నిపుణులైన వైద్య బృందంతో న్యూరో 150మందికి, గ్యాస్ట్రో 100మందికిదంతాల 56మందికి పరీక్షలు ఉచితంగా నిర్వహించి వారికి అవసరమైన మందులు కూడా ఉచితంగా పంపిణీ చేశామని వారు పేర్కొన్నారుభవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతూనే ఉంటాయని తెలిపారు ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ సీతారాములువార్డ్ సభ్యులు పర్వీన్



బేగంనాగమ్మ,రాములమ్మ,పావని,రమేష్,నారాయణగ్రామపెద్దలు కుంచం నరసయ్య,మాజీ సర్పంచ్ జూలకంటికొండారెడ్డి, మాజీ ఎంపీటీసీ జూలకంటివిజయలక్ష్మి, మారం వెంకట్ రెడ్డి,జూలకంటి రాంరెడ్డి,సూర్యనారాయణ,సోమయ్య,భగత్సింగ్, యస్.నరసయ్య, యస్.గణేష్,విన్నూత్న హాస్పిటల్ వైద్యులు, అధికసంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. ప్రజా స్పందనవందలాది మంది ప్రజలు ఉదయం నుంచే క్యూ కట్టి పరీక్షలు చేయించుకున్నారు.

## విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఉట్నూరు ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్**

**ఆసిఫాబాద్, అక్షిత ప్రతినిధి:** ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థుల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ -ఉట్నూరు ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్ అన్నారు. బుధవారం కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని గిరిజన ఆశ్రమ బాలుర వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థుల గదులు, వంటశాల, నిత్యవసర సరుకుల నిల్వ గది, భోజనశాల, పరిసరాలను పరిశీలించి సాయంత్రం విద్యార్థులకు అందిస్తున్న స్నాక్స్ (బఠాని) రుచి చూశారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ సంక్షేమ వసత గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని తెలిపారు. ఆహారం తయారీ సమయంలో తాజా కూరగాయలు వినియోగించాలని, శుభ్రత



నిబంధనలు పాటించాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా ప్రత్యేక వైద్య నిపుణులతో వైద్య శిబిరం ఏర్పాటు చేసి పరీక్షలు అవసరమైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY



# రేవంత్ రెడ్డి సర్కార్ అక్రమ అరెస్టులతో లంబాడీలను ఆపలేరు

### బడ్జెట్ సమావేశాల్లో ఎస్సీ ఎస్టీలకు తీవ్ర అన్యాయం

### లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్



**కల్వకుర్తి, అక్షిత న్యూస్:** కడ్తాల్ మండల కేంద్రంలో రాష్ట్ర లంబాడి హక్కుల పోరాట సమితి పిలుపు మేరకు కడ్తాల్ మాజీ జెడ్పిటిసి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ తెలంగాణ అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.కడ్తాల్ పోలీసులు ఆయనను అక్రమంగా అరెస్టు చేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బడ్జెట్ సమావేశంలో ఎస్సీ ఎస్టీల ప్రజలకు మోసం చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వ ఇచ్చిన హామీలు ఘోరంగా విఫలం అయ్యాయని రాష్ట్ర లంబాడి హక్కుల పోరాట సమితి పిలుపు మేరకు తెలంగాణ అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తే ముందస్తుగా కార్యక్రమానికి వెళ్లకుండా ముందస్తుగా కడ్తాల్ మండల పోలీసులు అరెస్టు చెయ్యడాన్ని తీవ్రంగా ఖండించారు. రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో గత రెండేళ్ల కాంగ్రెస్ పాలన అంటే వంచన, దగా మరియు నమ్మక ద్రోహం రైతును నమ్మించి గొంతు కోశారన్నారు. మహిళలను అబద్ధాలతో మోసం చేశారు. యువత భవిష్యత్తును అగమ్య గోచరంగా మార్చారని ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్డ్ పెన్షన్ దార్ల ఆశలపై నీళ్లు చల్లారని,6 గ్యారంటీలు,13 డిక్లరేషన్లు, 420 వాగ్దానాలు ఏ ఒక్కటీ నెరవేర్చకుండా తెలంగాణ సమాజంలోని ప్రతీ వర్గాన్ని కాంగ్రెస్ నిలువునా వంచించిందని 100 రోజుల్లో స్వర్గం చూపిస్తామన్న హామీలు, నేడు అవినీతి,అరాచకం,కమీషన్ల రాజ్యంగా మారాయి అన్నారు.

ప్రజా కంటక పాలన సాగిస్తున్న ఈ ప్రభుత్వంపై పోరాడేందుకు రాష్ట్ర లంబాడి హక్కుల పోరాట సమితి సన్నద్ధ మైందని కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతూ అవినీతి సర్కార్‌కు కనువిప్పు కలిగించేలా ప్రజల పక్షాన లంబాడి హక్కుల పోరాట సమితి రాజీలేని పోరాటం చేస్తుందన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచులు సేవ్య నాయక్ రామ్ చందర్ నాయక్ శ్రీను నాయక్ మాజీ సర్పంచులు తులసి రామ్ నాయక్ శ్వేతా భూనాథ్ నాయక్ మాజీ ఉపసర్పంచ్ శారద పాండు నాయక్ నాయకులు ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు శీను నాయక్ దేవా నాయక్ మల్లేష్ నాయక్ భిక్య నాయక్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పోరుదీక్ష పోస్టర్లు ఆవిష్కరించిన బాసు హనుమంతు నాయుడు



**గద్వాల, అక్షిత న్యూస్:** గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల విడుదలకై మరియు ఉద్యోగాల భర్తీకై,భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం జోగులాంబ గద్వాల జిల్లా ఆధ్వర్యంలో ఈ నెల 30వ తేదీన గద్వాల జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ వైఎస్ఆర్ విగ్రహం ముందు నిర్వహించే నిరుద్యోగుల విద్యార్థుల పోరు దీక్ష పోస్టర్లను బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు బీఎస్. కేశవ్ తో కలిసి బాసు హనుమంతు నాయుడు పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లిఈ నెల 30వ తేదీన జరిగే పోరు దీక్షను నిరుద్యోగులు విద్యార్థులు పెద్ద ఎత్తున తరలివంచి విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఆతుకూరి రెహమాన్,వెంకటేశ్వర రెడ్డి, కోటేష్, కౌన్సిలర్లు దుబ్బన్న, చంటన్న, చిత్తరి కిరణ్,కమ్మరి రాము, నర సింహులు, మోహన్,గంజిపేట రాజు,ఎస్.రాము నాయుడు, శ్రీరాములు, రాజు నాయుడు, వెంకటేష్,తిమ్మప్ప గౌడ్,గాజుల కృష్ణారెడ్డి, కంగారు తిమ్మప్ప, మధు,గోనెల స్వామి, మహేష్,రాజు, కృష్ణ, మోహన్,భాస్కర్,ఆంజనేయులు,రవి,రాజేష్,వెంకటేష్ మరియు పార్టీ నాయకులు,కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకుందాం

### వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య




**మహబూబ్ నగర్, అక్షిత న్యూస్:** జిల్లా ఎస్పీ డి.జానకి ఆదేశాల మేరకు మహబూబ్‌నగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి కమిటీ సమావేశాన్ని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ నందు ఇన్స్పెక్టర్ అప్పయ్య నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి హిందూ, ముస్లిం మరియు ఇతర మతాల పెద్దలు, కుల పెద్దలు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. సమాజంలో శాంతి, సామరస్యాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సమావేశంలో పాల్గొన్న వారందరూ అభిప్రాయపడ్డారు.

ఈ సందర్భంగా వన్ టౌన్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ, ఇటీవల జరిగిన ఉగాది, రంజాన్ పండుగలు ప్రశాంతంగా జరిగినట్లే రాబోయే శ్రీరామనవమి, హనుమాన్ జయంతి, బక్రీద్ తదితర పండుగలను కూడా పరస్పర గౌరవం, మతసామరస్యంతో జరుపుకోవాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని వర్గాల ప్రజలు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని కోరారు.

అలాగే మేజర్ అయిన యువత తమ ఇష్టప్రకారం వివాహం చేసుకునే హక్కు కలిగి ఉన్నారని, అలాంటి వివాహాల విషయంలో తల్లిదండ్రులు, బంధువులు చట్టాన్ని చేతిలోకి తీసుకోవద్దని స్పష్టం చేశారు. వివాహాల తర్వాత దాడులు, బెదిరింపులు, గొడవలు చేయడం చట్టవిరుద్ధమని హెచ్చరించారు.

పండుగల సందర్భంగా ఊరేగింపులు, మతపరమైన కార్యక్రమాలు నిర్వహించేటప్పుడు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని, శబ్ద కాలుష్య నియంత్రణ నిబంధనలు పాటించాలని సూచించారు. సోషల్ మీడియాలో మత విద్వేషాన్ని రెచ్చగొట్టే పోస్టులు, వదంతులు పంచకూడదని, అలాంటి చర్యలపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఎవరు అయినా చట్టాన్ని చేతిలోకి తీసుకుని అల్లర్లు, గొడవలు సృష్టించినా, సమాజ శాంతి భంగం చేసినా, ప్రజల ప్రాణాలు, ఆస్తులకు హాని కలిగించే చర్యలకు పాల్పడినా వారిపై కఠినమైన క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

జిల్లాలో శాంతి, భద్రతలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని, అన్ని మతాల ప్రజలు పరస్పర గౌరవంతో పండుగలను ఆనందంగా జరుపుకోవాలని మహబూబ్‌నగర్ జిల్లా పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు.



# ఫణిగిరి గ్రామ సర్పంచ్ మానవ సేవ

### రూ.53,000/-ఫ్రీజర్ బాక్స్ అందజేత

### మరణించిన వారికి ఉపయోగపడే ఫ్రీజర్ బాక్స్ గ్రామపంచాయతీకి బహుకరణ

### కష్టకాలంలో తోడుగా నిలబడడం నిజమైన మానవత స్ఫూర్తి

### గ్రామ సర్పంచ్ ఎర్ర సావిత్రి యాదగిరి దాతృత్వానికి గ్రామ ప్రజల అభినందనలు

### ఫణిగిరి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కసిరెడ్డి రాంరెడ్డి

**నాగారం, అక్షిత న్యూస్:** మండల పరిధిలోని ఫణిగిరి గ్రామంలో మానవతా విలువలను ప్రతిబింబించే ఒక మహత్తర సేవా కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. గ్రామ సర్పంచ్ ఎర్ర సావిత్రి యాదగిరి కుటుంబానికి చెందిన కీర్తిశేషులు ఎర్ర నర్సయ్య జ్ఞాపకార్థంగా గ్రామ ప్రజలకు ఉపయోగపడే విధంగా రూ.53000/-విలువ గల ఫ్రీజర్ బాక్స్ ను కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో గ్రామ పంచాయితీకి అందజేశారు. ఈ ఫ్రీజర్ బాక్స్ గ్రామంలో ఎవరైనా మరణించిన సందర్భంలో మృతదేహాన్ని భద్రపరచడానికి ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుంది. ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కసిరెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ మన గ్రామంలో ఇలాంటి సేవా కార్యక్రమం జరగడం మనందరికీ గర్వకారణమని, కీర్తిశేషులు ఎర్ర నర్సయ్య జ్ఞాపకార్థంగా గ్రామ సర్పంచ్ ఎర్ర సావిత్రి యాదగిరి చేసిన ఈ దానం నిజంగా అభినందనీయమని కొనియాడారు. ఒక కుటుంబం కష్ట సమయంలో ఉన్నప్పుడు వారికి తోడుగా నిలబడడం, అవసరమైన సదుపాయాలు కల్పించడం నిజమైన మానవతా సేవ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు ప్రజల పక్షాన నిలుస్తుందని, ఇలాంటి సేవా కార్యక్రమాల ద్వారా సమాజంలో ఐక్యత, సహకారం పెరుగుతాయని తెలిపారు. ఎర్ర సావిత్రి యాదగిరి ఈ దాతృత్వం ఇతరులకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి సురేష్, గ్రామ ఉపసర్పంచ్ వల్లాల భాను ప్రకాష్, ఆలయ కమిటీ చైర్మన్ గట్టు లక్ష్మీకాంత్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పానుగంటి నరసింహారెడ్డి, ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు మరియు వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆలకుంట్ల బాలకృష్ణ, విశాఖ విద్యాసాగర్ రెడ్డి, విశాఖ వెంకట్ రెడ్డి, మందుల వెంకన్న, యాట భాస్కర్, ఆలకుంట్ల వెంకన్న, చుక్క మల్లేష్, పందుగ లింగయ్య, రావుల లింగయ్య, వంగూరి అవిలయ్య, గ్రామపంచాయతీ వార్డు మెంబర్లు కల్లెట్లపెల్లి మనోజ్, లలిత యాకయ్య, కడియం నరేష్, అందే బాలరాజు, దాసరి విమల కనకయ్య, రావుల యాదమ్మ సత్తయ్య, యాట సంతోష్, భాషమల్ల బాబురావు, భాషమల్ల సందీప్ కుమార్, గ్రామ ప్రజలు ఈ సేవా కార్యక్రమాన్ని హర్షించి, గ్రామ సర్పంచ్ ఎర్ర సావిత్రి యాదగిరి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# వినియోగదారులకు ఇంధన సరఫరా సక్రమంగా అందించాలి

### సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఉట్నూరు ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్

**ఆసిఫాబాద్, అక్షిత బ్యూరో:** వినియోగదారులకు ఇంధన సరసర సక్రమంగా అందించాలని సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ –ఉట్నూరు ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్ అన్నారు. బుధవారం కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని కాగజ్ నగర్ మండల కేంద్రంలోని గిరిజన సహకార సంస్థ (జీసీసీ) పెట్రోల్ బంక్ ను జీసీసీ ఉట్నూర్ డివిజనల్ మేనేజర్ గుడిమళ్ల సందీప్ కుమార్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేసి పెట్రోల్ బంక్‌లో జరుగుతున్న లావాదేవీలు, రిజిస్టర్లు, టాయిలెట్స్, డ్రింకింగ్ వాటర్, గాలి మిషన్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధికారి మాట్లాడుతూ వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని, పెట్రోల్ బంకులో త్రాగునీరు, మూత్రశాలల నిర్వహణ సక్రమంగా చేపట్టాలని తెలిపారు. ఇంధనం అవసరం మేరకు ముందస్తుగా తెప్పించుకోవాలని, నో స్టాక్ బోర్డులు పెట్టొద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెట్రోల్ బంక్ ఇంచార్జి ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.



# పెన్షనర్ల మధ్య విభజన వద్దు

**ఖమ్మం/అక్షిత బ్యూరో:** కేంద్ర ప్రభుత్వం 2025 మార్చి 25న పార్లమెంటులో ఆమోదించిన పెన్షన్ వ్యాలిడిషన్ చట్టం పెన్షనర్ల మధ్య విభజన ఉంటుందని అందువలన వ్యాలిడేషన్ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఆయా మండల తహసిల్దార్ కార్యాలయాల మరియు ఖమ్మం జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం వద్ద పెన్షనర్లు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఆల్ ఇండియా స్టేట్



పెన్షనర్స్ ఫెడరేషన్ పిలుపులో భాగంగా దేశవ్యాప్తంగా ఈరోజు పెన్షనర్లు ఆందోళన చేపట్టారు. పెన్షన్ వ్యాలిడిషన్ చట్టం ఆమోదించిన మార్చి 25న నిరసన దినంగా పాటించి భారత ప్రధానమంత్రి కి జిల్లా లోని అన్ని మండలాల ద్వారా మహా విజ్ఞాపన పత్రాన్ని పంపించారు. చట్టం రద్దు కోరుతూ ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద వందలాదిమంది పెన్షనర్లు ఈరోజు నల్లబ్యాడ్జీలు ధరించి వ్యాలిడేషన్ చట్టాన్ని రద్దు చేయాలని పెన్షనర్ల మధ్య విభజన వద్దని పెన్షన్ హక్కుకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తూ ప్ల కార్డులు చేతగోని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి డి వెంకటేశ్వర్లు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి ఎం సుబ్బయ్య టి వేణు మాట్లాడుతూ పెన్షనర్లను గ్రూపులుగా విభజించి పెన్షన్ సవ రణలను అర్హత ఉన్నవారికి ఎప్పటినుండి పెన్షన్ సవరణలు ఎప్పటి నుండి అమలు చేయాలని అధికారం కేంద్ర ప్రభుత్వంలో ఉందని ఇది గతంలో నకారా సాధించిన న్యాయ పోరాటానికి వ్యతిరేకమని అందు వలన వ్యాలిడేషన్ చట్టాన్ని రద్దుచేసి పెన్షనర్ల హక్కులను కాపాడాలని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కు ప్రధానమంత్రి పంపించే వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక కార్యదర్శి వెంకట్ నారాయణ జిల్లా ఉపాధ్యక్షులు పి సాంబశివరావు ఆర్ దుర్గా దేవి జిల్లా కార్యదర్శి టి జనార్దన్ రావు కాజా మొయినుద్దీన్ పి జానయ్య జిల్లా నాయకులు బి ఉపేందర్ రావ్ సి బాబురావు నగర శాఖ నాయకులు పి బసవరావు వెంకటేశ్వర్లు రాధాకృష్ణ రమేష్ ఆదినారాయణ సిహెచ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి ఏజేఆర్ ఫౌండేషన్

# ఆర్థిక చేయుత

**వలిగొండ /అక్షిత న్యూస్:**

అసలే పేద కుటుంబం ఆపై అనారోగ్యం ఇక ఆ కుటుంబ కష్టాలు వర్ణనాతీతం. అద్దె ఇంట్లో నివాసం ఉంటూ ప్రతిరోజు కష్టపడి కుటుంబాన్ని పోషిస్తూ కాలం వెల్లదిస్తుంది వలిగొండ పట్టణానికి చెందిన తోట లక్ష్మమ్మ. దురదృష్టవశాత్తు అనారోగ్య రూపంలో తన రెండు కిడ్నీలు



పనిచేయక తీవ్ర తీవ్ర ఇబ్బందులు పడుతూ కాలం వెళ్ళదిస్తుంది. ఇట్టి విషయం తెలుసుకున్న ఏజేఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఎలిమినేటి జంగారెడ్డి దయార్ధ హృదయంతో వారి కుటుంబానికి ఆసరా నిలవాలని 10000 రూపాయల ఆర్థిక సహాయాన్ని బాధితురాలికి అందజేశారు. దీనితో ఏజేఆర్ ఫౌండేషన్ ఎలిమినేటి జంగారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య కళాశాలలో ఘనంగా శ్రీ చైతన్యోత్సవ్-2026

**ఖమ్మం /అక్షిత బ్యూరో:** ఖమ్మం జిల్లా రూరల్ మండలం పొన్నేకల్‌లోని శ్రీ చైతన్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ రీసెర్చ్‌లో శ్రీ చైతన్యోత్సవ్-2026 కార్యక్రమం "కలర్స్ ఆఫ్ ఇన్నోవేషన్ – కలర్స్ ఆఫ్ సెలబ్రేషన్" అనే థీమ్‌తో ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా జరిగిన కలర్స్ ఆఫ్ ఇన్నోవేషన్ కార్యక్రమంలో జేఎన్‌టీయూ డైరెక్టర్ వెంకటేశ్వర రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులను అభినందించారు. విద్యార్థుల చదువులో రీసెర్చ్ అనేది కీలక భాగమని దేశ విదేశాల్లో విద్యార్థులు సామాజిక స్పృహతో పరిశోధనలు చేస్తున్నారని తెలిపారు. శ్రీ చైతన్య విద్యార్థులు కూడా సమాజానికి అవసరమైన అంశాలపై పరిశోధనలు చేయాలని దానిని తమ బాధ్యతగా భావించాలని సూచించారు.

ఈ ఉత్సవంలో భాగంగా నిర్వహించిన సామాజిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. బ్లడ్ డొనేషన్ అనాథాశ్రమాల సందర్శన వంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సామాజిక బాధ్యతను



పెంపొందిస్తున్నాయని పేర్కొన్నారు. మెకానికల్ విభాగం విద్యార్థులు రూపొందించిన ఎలక్ట్రిక్ కార్. ఈసీఈ విద్యార్థుల రాడార్ ప్రాజెక్ట్ ఎలక్ట్రికల్ విద్యార్థుల సోలార్ ప్రాజెక్ట్స్ కంప్యూటర్ సైన్స్ విద్యార్థుల ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సైబర్ సెక్యూరిటీ ప్రాజెక్టులు విశేషంగా ఆకట్టుకున్నాయని తెలిపారు. కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యపై శ్రద్ధతో పాటు సమాజంపై బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. నూతన ఆవిష్కరణలు సమాజానికి ఉపయోగపడేలా ఉండాలని తెలిపారు. బీటెక్ ఎంబీఏ డిప్లొమా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ప్రాజెక్ట్ ఎక్స్‌పో పోస్టర్ ప్రెజెంటేషన్ క్విజ్ సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచినట్లు చెప్పారు. ఇలాంటి కార్యక్రమాలు ముఖ్యంగా డిప్లొమా విద్యార్థులకు ప్రేరణనిస్తాయని అన్నారు.

కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా సాయి గీతిక మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానంలో నైపుణ్యం సాధించడానికి అవసరమైన మెలకువలను వివరించారు. డైరెక్టర్ శ్రీమతి విద్య మాట్లాడుతూ



ఉత్సవంలో నిర్వహించిన కార్యక్రమాలను వివరించి విద్యార్థుల ప్రతిభను వెలికితీసే వేదికగా ఈ కార్యక్రమం నిలిచిందన్నారు. రేపు నిర్వహించే కలర్స్ ఆఫ్ సెలబ్రేషన్ కార్యక్రమంలో ప్రముఖ గాయకుడు హేమచందర్ తన బృందంతో లైవ్ మ్యూజిక్ ప్రదర్శన ఇస్తారని తెలిపారు. డైరెక్టర్ డా. రావు తేజ్ విద్యార్థులు సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండి పుస్తక పఠనం యోగ వంటి మంచి అలవాట్లు అలవరచుకోవాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. లక్ష్మీనారాయణ విద్యార్థులు విద్యతో పాటు సామాజిక బాధ్యతను గుర్తించి ఆచరించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అకాడమిక్ డీన్ డా. సుదర్శన్ ఏఓ వైశాలి ట్రైనింగ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ రాజేష్ డిప్లొమా ఇంచార్జ్ కృష్ణప్రసాద్ విభాగాధిపతులు డా. జ్యోతి డా. ప్రణతి డా. చార్యులు శ్రీకుమార్ తదితరులు అధ్యాపకులు సిబ్బంది విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మధ్య పాన నిషేధానికి గ్రామ యువత ముందడుగు

### బెల్ట్ బందుకు యువత నిర్ణయం

### పులిగిల్ల గ్రామంలో మద్యం అమ్మవద్దు

**వలిగొండ/ అక్షిత న్యూస్:** యువకులు ప్రతిరోజు పొద్దున్నే మద్యం దుకాణాలకు వెళ్లి మద్యం తాగి తమ ఆరోగ్యాన్ని పాడు చేసుకోవడంతో పాటు వారి వారి కుటుంబాలను సైతం నాశనం చేసుకుంటున్నారని ఆలోచనతో వలిగొండ మండలంలోని పులిగిల్ల గ్రామంలో మద్యపాన నిషేధానికి గ్రామ యువత ముందడుగు వేసి తమ గ్రామంలో బెల్ట్ షాపులలో మద్యం అమ్మ వద్దంటూ గ్రామ కార్యదర్శి జోగు సైదులు సర్పంచ్ వేముల అనూష కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ నాయకులు మాట్లాడుతూ మద్యం విచ్చలవిడిగా బెల్టు షాపుల్లో లభిస్తుండడంతో స్థానిక యువకులు మద్యానికి బానిసలవుతున్నట్లు తెలిపారు. పలువురు రోగాలు, ప్రమాదాల భారిన పడుతున్నట్లు వెల్లడించారు. ఈ నేపథ్యంలో అందరి ఆకాంక్ష మేరకు బెల్ట్ షాపుల మూసివేత నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. బెల్ట్




షాపుల మూసివేతకు తమ గ్రామస్తులందరి సహకారంతో నిర్ణయం తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వేముల అనూష, ఉప సర్పంచ్ వడ్డేమాన్ దేవేందర్, వార్డు మెంబర్లు గ్రామ నాయకులు,యువకులు తదితరులు పాల్గొన్నారు

### డిసిసిబి మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో

# బిఆర్ఎస్ పార్టీలోకి భారీ చేరికలు

**యాదగిరిగుట్ట, అక్షిత న్యూస్:** యాదగిరిగుట్ట పట్టణంలోని 2వ వార్డు కు చెందిన సీనియర్ నాయకుడు మోతె నరసింహ నాయకత్వంలో సుమారుగా వంద మంది వివిధ పార్టీలకు చెందిన నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సంద ర్భంగా బిఆర్ఎస్ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి వారికి గులాబీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయేది కేసీఆర్ ప్రభుత్వమేనని పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత గౌరవం అందిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ దొంగ హామీలను మోసపోయామని చాలామంది కాంగ్రెస్ తో పాటు వివిధ పార్టీల నాయకులు పార్టీలో చేరేందుకు ఉత్సాహం చూపుతున్నారని అన్నారు ప్రతి ఒక్కరికి ఆయన పార్టీలోకి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య , పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి యువజన విభాగం పట్టణ అధ్యక్షుడు ముక్కెర్ల సతీష్ యాదవ్, నాయకులు బాలయ్య గౌడ్ రాజేష్ యాదవ్, నర్సింగం పురుషోత్తం, మోతే బాలు తదితరులు పాల్గొన్నారు. పార్టీలో చేరిన వారుమోతే నరసింహ, మోతే విజయ్, శ్రీరాములు, తూర్పాటి బాల నరసింహ, తూర్పాటి శంకర్ శంకర్, మిర్యాల నాగార్జున, కళ్యాణ్, దావీద్, సల్ల ప్రవీణ్ మోతే స్వామి, కళ్లెం మల్లేష్ పరశు రాం తో కలిసి సుమారు 100 మంది చేరారు.



www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY



# ఏలాంటి రుసుములు వసూలు చేయకుండా కొండపైకి ఆటోలను అనుమతించాలి

### ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ డిమాండ్

**యాదగిరిగుట్ట అక్షిత న్యూస్:** యాదగిరిగుట్ట కొండపైకి నడిచే ఆటోలకు దేవస్థానం వారు ఎలాంటి రుసుములు వసూలు చేయకుండా కొండపైకి ఆటో నడుపుటకు యధావిధిగా అనుమతించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఇమ్రాన్ డిమాండ్ చేశారు. బుధవారం జై హనుమాన్ ఆటో యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) జనర్ బాడీ సమావేశం స్థానిక కేబీఆర్ ఫంక్షన్ హాల్లో అధ్యక్షులు కళ్లెం సిద్ధులు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్బంగా ఇమ్రాన్ మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం పేరుతో మహిళలకు బస్సులలో ఉచిత ప్రయాణం కల్పించడంతో ఆటోలలో ప్రయాణికులు ఎవ్వరు ఎక్కడం లేదని దీనివల్ల ఆటో డ్రైవర్లు తమ పిల్లల స్కూల్ ఫీజులు, ఇంటికిరాయిలు, ఆటో ఇన్సూరెన్స్, ఇన్స్ టాల్మెంట్ కట్టలేక కుటుంబాలను పోషించుకోవడం కష్టంగా మారి దుర్భరమైన జీవితాలు గడుపుతున్నారని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి 12000 మరియు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టడం జరిగిందని, అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు పూర్తి అయినా ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడం లేదని ఆరోపించారు.

సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని,ఆటో డ్రైవర్లకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని, వెంటనే ఆటో డ్రైవర్ల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

సమావేశంలో నూతనంగా ఎన్నికైన 12 వార్డు సిపిఐ కౌన్సిలర్ బబ్బురి శ్రీధర్ ను సన్మానించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, పెరబోయిన మహేందర్, మండల కార్యదర్శి కల్లేపల్లి మహేందర్, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గోపగాని రాజు, కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు గనబోయిన




వెంకటేష్ (రాణా) ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సామల భాస్కర్, జై హనుమాన్ ఆటో యూనియన్ గౌర అధ్యక్షులు మన్సూర్ పాషా, అధ్యక్షుడు కళ్లెం సిద్ధులు ఉపాధ్యక్షులు నర్ర నాగరాజు, తుమ్మల ఇస్తారీ, ప్రధాన కార్యదర్శి గుండ్లపల్లి శీను, కోశాధికారి తంతరపల్లి పాండు తదితర 50 మంది ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.



# రెవెన్యూ మరియు అటవీ శాఖల సమీక్షా సమావేశంలో పాల్గొన్న సబ్ కలెక్టర్

**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ ఐఎఎస్ బుధవారం రోజు అటవీ మరియు రెవెన్యూ శాఖల అధికారులతో విస్తృత స్థాయి సమగ్ర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ ప్రాంతాల్లో పెండింగ్‌లో ఉన్న భూవివాదాలపై సవివరంగా చర్చలు జరిపి, ప్రతి కేసు యొక్క స్వభావం, చరిత్ర, ప్రస్తుత స్థితి మరియు ఎదురవుతున్న సమస్యలను లోతుగా పరిశీలించారు. అదే విధంగా, ఆయా వివాదాల పరిష్కారానికి తీసుకోవాల్సిన తక్షణ మరియు దీర్ఘకాలిక చర్యలపై కూడా విస్తృతంగా సమీక్షించారు.సమస్యలను వేగ వంతంగా మరియు సమర్థవంతంగా పరిష్కరించాలంటే అటవీ మరియు రెవెన్యూ శాఖల మధ్య సమన్వయం, సమాచార వినిమయం మరియు పరస్పర సహకారం అత్యంత అవసరమని కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ ఐఎఎస్ సబ్ కలెక్టర్ సూచించారు. ప్రతి కేసును విధి విధానాల ప్రకారం పారదర్శకంగా, నిష్పక్షపాతంగా విచారించి, నిర్దిష్ట కాలపట్టికలో పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. అదనంగా, సంబంధిత భూ రికార్డులు, మ్యాపులు మరియు ఇతర పత్రాలను సమగ్రంగా సేకరించి, సక్రమంగా నిర్వహించడం ద్వారా వివాదాల పరిష్కారంలో స్పష్టతతీసుకురావాలని తెలిపారు. పరిష్కారం వరకు ప్రతి కేసుపై నిరంతర అనుసరణ (ఫాలోఅప్) నిర్వహిస్తూ, పురోగతిని క్రమం తప్పకుండా సమీక్షించాలని సూచించారు. అధికారులు బాధ్యతతో పనిచేసి ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించేలా చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ దిశానిర్దేశం చేశారు.

# బుద్ధి మార్చుకోకపోతే తగిన గుణపాఠం తప్పదు

### మర్రి వెంకటస్వామివి రాజకీయ అరాచకాలు

### సిపిఐ కరీంనగర్ జిల్లా కార్యవర్గం హెచ్చరిక

**కరీంనగర్, అక్షిత బ్యూరో :** భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా నిర్మాణ బాధ్యులపై, జిల్లా కార్యదర్శిపై అనవసరపు అవాకులు, చవాకులు పేలితే సహించేది లేదని సిపిఐ కరీంనగర్ జిల్లా కార్యవర్గం మర్రి వెంకటస్వామిని తీవ్రంగా హెచ్చరించింది.జిల్లా పార్టీ తీసుకున్న ఏకగ్రీవ నిర్ణయాన్ని వ్యక్తిగత దూషణలకు వాడుకోవడం ఆయన అవివేకానికి నిదర్శనమని మండిపడింది. బుధ వారం సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అందె స్వామి, జిల్లా కార్యవర్గ సభ్యులు బోయిని అశోక్, బత్తుల బాబు, కసిరెడ్డి సురేందర్ రెడ్డి, బోయిని తిరుపతి, న్యాలపట్ల రాజు, సిపిఐ కరీంనగర్ జిల్లా సమితి విడుదల చేసిన ఒక సంయుక్త ప్రకటనలో వెంకట స్వామి తీరుపై నిప్పులు చెరిగారు. కమ్యూనిస్టు సిద్ధాంతాల గురించి మాట్లాడే నైతిక హక్కు గోడమీద పిల్లి వాటం ప్రదర్శించే మర్రి వెంకటస్వామికి లేదని పార్టీ స్పష్టం చేసింది. గతంలో క్రమశిక్షణారాహిత్యం కారణంగా పార్టీ నుంచి సస్పెండ్ అయిన విషయం అందరికీ తెలుసు. పార్టీ నియమ నిబంధనలకు లోబడి పనిచేస్తానని, గతంలో చేసిన తప్పులను పునరావృతం చేయనని చెప్పిన నిన్ను అనాటి రాష్ట్ర కార్యదర్శిగా ఉన్న చాడ వెంకటరెడ్డి, జిల్లా పార్టీయే కదా తిరిగి పార్టీలోకి తీసుకున్నది. తీసుకున్న తర్వాత జిల్లా పార్టీకి ఒక్క రోజు కూడా సహకరించలేదు. 2022 ఆగస్ట్ లో జరిగిన జిల్లా మహాసభలో వెంకటస్వామి జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి ఏనాడు చిత్తశుద్ధితో పనిచేయలేదని విమర్శించింది. అవకాశవాద రాజకీయాలకు అలవాటు పడి గతంలో సిపిఎంలోకి, ఆ తర్వాత కాంగ్రెస్ లోకి వెళ్లి జెడ్పిటిసిగా పోటీ చేసి ఓడిపోయిన చరిత్ర నీది కాదా? అని ప్రశ్నించింది. మానకొండూరు అసెంబ్లీ నియోజక వర్గంలో పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేయాలని, అక్కడ పోటీ చేయాలని పార్టీ చెప్పితే పట్టించుకోలేదని,కనీసం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఏదైనా సమస్య ఉండి ఫోన్ చేస్తే మాట్లాడని, ఫోన్ లిఫ్ట్ చేయని వ్యక్తివి నువ్వు నాయకులను విమర్శించడం హాస్యాస్పదమని ఎద్దేవా చేసింది. ఇంటి దొంగను ఈశ్వరుడైన పట్టలేడనే చందలా గత మహాసభల నుంచి మర్రి వెంకటస్వామి ఒక “ఇంటి దొంగ”లా వ్యవహరిస్తూ పార్టీ నిర్మాణాన్ని దెబ్బతీస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రజా సంఘాల్లో విభేదాలు సృష్టించడం, అకారణంగా కమిటీలు రద్దు చేయడం, గ్రూప్ లు కట్టడం,పార్టీ ప్రతిష్టను అప్రతిష్టపాలు చేయడం వంటి అరాచక చర్యలకు పాల్పడుతున్నందునే జిల్లా సమితి ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకుందని తెలిపింది. హుజురాబాద్ శాసన సభ ఉప ఎన్నికల్లో,సాధారణ ఎన్నికల్లో అలాగే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా పార్టీ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించి బీజేపీ,బిఆర్ఎస్ నేతలతో రహస్య మంతనాలు జరిపిన చరిత్ర ఉన్న వెంకటస్వామి సిద్ధాంతాలు,విలువలు కలిగిన పార్టీని,వ్యక్తులను దూషించడం మానుకోవాలి వారు అని




మండిపడ్డారు. షోకాజ్ నోటీసు ఇచ్చినా సరైన సమాధానం చెప్పుకోలేని స్థితిలో ఉన్న వెంకటస్వామి, ఇప్పుడు సాకులు వెతుక్కోవడం సిగ్గుచేటని పేర్కొంది.అపారమైన రాజకీయ అనుభవం,రాష్ట్ర కార్యదర్శిగా,సిపిఐ ఫ్లోర్ లీడర్ గా పనిచేసి,ఎన్నో పోరాటాలు చేసిన ఉద్యమ నేత చాడ వెంకటరెడ్డిపై అంత అక్కసు ఎందుకని, ఆయనపై కావాలనే విషం చిమ్ముతున్నారని, ఇది పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించడమేనని కార్యవర్గం స్పష్టం చేసింది.

ప్రస్తుత రాష్ట్ర కార్యదర్శి ఆదేశాల మేరకు నాలుగు నెలల పాటు వేచి చూసినా, వెంకటస్వామి వ్యవహార శైలిలో మార్పు రాకపోగా, ఏకంగా పార్టీ నాయకులపై పోలీస్ స్టేషన్లలో కేసులు పెట్టించి, నాయకుల కుటుంబాల మధ్య చిచ్చు పెట్టించే స్థాయికి దిగజారారని మండిపడింది. ఇకనైనా పద్ధతి మార్చుకోకపోతే జిల్లాలో పార్టీ కార్యకర్తలే తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించింది. నిజాయితీ, నిబద్ధతకు నిలువుటద్దమైన చాడ వెంకట్ రెడ్డిపై వ్యక్తిగత ఆరోపణలు,విమర్శలు చేస్తే ఊరుకోం అని హెచ్చరించారు. మర్రి వెంకటస్వామి పై పార్టీ నిర్ణయం రాజ్యాంగబద్ధమని, దీనిని ఎవరూ ప్రశ్నించలేరని జిల్లా కార్యవర్గ సభ్యులు స్పష్టం చేశారు.

# పదవ వార్డులో అంగన్ వాడి భవన నిర్మాణానికి కృషి చేయాలి

### కలెక్టర్‌కు వినతిపత్రం అందించిన 10వ వార్డు కౌన్సిలర్ ముద్దసాని సురేష్

**తొర్రూరు, అక్షిత ప్రతినిధి:** మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులో అంగన్వాడి కేంద్రం నిర్వహణకు శాశ్వత అంగన్వాడి భవన నిర్మాణానికి స్థల సేకరణ చేయించాలని 10వ వార్డు కౌన్సిలర్ ముద్దసాని సురేష్ కోరారు. బుధవారం తొర్రూరు మున్సిపాలిటీ లో కలెక్టర్ స్నేహ శబరీష్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ ముద్దసాని సురేష్ మాట్లాడుతూ 10వ వార్డులో అంగన్వాడి భవనం లేక కిరాయి



భవనంలో సరైన సౌకర్యాలు లేవన్నారు. చిన్నారులు,గర్భిణీలు, బాలింతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. చాలా రోజులగా సొంత భవనం కోసం ఎదురుచూస్తున్నప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని అన్నారు. భవన నిర్మాణానికి స్థలం లేక భవన నిర్మాణం జరగడం లేదన్నారు. స్పందించి అంగన్వాడి భవన నిర్మాణానికి స్థల సేకరణ చేసి నిధులు కేటాయించి నిధులు మంజూరు చేయించి భవనం నిర్మించాలని కోరారు. కలెక్టర్ స్పందించి త్వరలోనే స్థల సేకరణ చేసి నిధులు మంజూరు చేసి అంగన్వాడి భవనం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

# దామరగిద్ద ఉపమండల హిందూ సమ్మేళన సమితి ఏర్పాటు



**నారాయణ పేట,అక్షిత ప్రతినిధి:** దామరగిద్ద ఉపమండల కేంద్రంలో వచ్చే నెల 11వ తేదీన శ్రీ అంబభవాని దేవాలయం ప్రాంగణంలో నిర్వహించ నున్న హిందూ సమ్మేళన మహా కార్యక్రమాన్ని విజయవంతం చేయడం లక్ష్యంగా ఈ సమితిని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సమితి పదాధికారులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమితి అధ్యక్షుడిగా ఎం.అశోక్ మాజీ ఎంపీటీసీ సభ్యులు, ప్రధాన కార్యదర్శిగా చెన్నప్ప సజనపూర్, కోశాధికారిగా నాగేందర్ బాధ్యతలు స్వీకరించారు. అలాగే కార్యక్రమ నిర్వహణకు సహకరించేందుకు పలువురు సభ్యులను కమిటీలో ఎన్నుకున్నారు.వచ్చే నెల 11న జరగనున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అన్ని విధాలుగా ఏర్పాట్లు చేపడుతున్నట్లు అధ్యక్షులు అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు.

# తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి మున్సిపల్ వాహనానికి అందజేయాలి

### పరిశుభ్రమైన పట్టణం కోసం ప్రతి ఒక్కరు సహకరించాలి.

### దండి లక్ష్మి, మున్సిపల్ చైర్మన్ హుస్నాబాద్

**హుస్నాబాద్, అక్షిత ప్రతినిధి:** హుస్నాబాద్ పట్టణంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మి ఆధ్వర్యంలో 8వ వార్డులోని హనుమాన్ ఆలయం వద్ద చెత్త విభజనపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ చెత్తను తడి చెత్త పొడి చెత్త హానికరమైన చెత్తగా వేరుచేసి పురపాలక సంఘ వాహనానికి అందించాలని, బహిరంగ ప్రదేశాలలో డ్రైనేజీలలో చెత్తను వేయకూడదని, పొడి చెత్తను రీసైకిలింగ్ సెంటర్‌కి,




తడి చెత్తతో సేంద్రియ ఎరువు తయారుచేసి మొక్కలకు వాడుకోవచ్చని, సింగిల్ యూస్ ప్లాస్టిక్ అవ్వాలని వాడకూడదని,మెప్మా ఆధ్వర్యంలో ఉన్న స్టీల్ బ్యాంకులను వాడుకోవాలని, ప్లాస్టిక్ వల్ల జరిగే అనర్ధాలను చెత్త వేరు చేయడం వల్ల కలిగే లాభాలను వార్డ్ ప్రజలకు తెలియజేయడం జరిగింది. పట్టణ ప్రజలందరూ కూడా స్వచ్ఛతకు సహకరించాలని, స్వచ్ఛతలో భాగ స్వాములై హుస్నాబాద్ పట్టణాన్ని ఆరోగ్యకరమైన పట్టణంగా తయారు చేయాలని తెలియజేయడం జరిగింది. అనంతరం పురపాలక సంఘ ఆధ్వ ర్యంలో తయారుచేసిన సేంద్రియ ఎరువును వార్డ్ ప్రజలకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చిత్తారి పద్మ, పర్యా వరణాధికారి రవికుమార్ వార్డ్ ఆఫీసర్ వార్డ్ ఆర్ పి.బసిల్ ఫౌండేషన్ సూపర్వైజర్ నవీన్,జవాన్ ప్రభాకర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

### -ఎమ్మెల్సీ డా.వంటేరు యాదవ రెడ్డి

**దుబ్బాక, అక్షిత ప్రతినిధి:** అనారోగ్యంతో బాధపడుతూ శస్త్రచికిత్స చేయించుకున్న బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా అండగా నిలుస్తోందని ఉమ్మడి మెదక్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ డా. వంటేరు యాదవ్ రెడ్డి అన్నారు. బుధవారం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయపోల్ మండల కేంద్రానికి చెందిన రాంపల్లి శిరీష గత నెలలో అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో శస్త్రచికిత్స తీసుకోగా వైద్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం ద్వారా మంజూరైన రూ. 42 వేలు సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేయడం జరిగిందన్నారు. పేదలు, అవసరమైన వారికి ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని, సీఎం సహాయ నిధి ద్వారా ఎంతోమంది లబ్ధి పొందుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం దౌల్తాబాద్ మండల మాజీ అధ్యక్షులు బండారు దేవేందర్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# గిరిజన మహిళలపై దాడి చేసిన ఫారెస్ట్ అధికారులపై చర్యలు తీసుకోవాలి

### పెండింగ్‌లో ఉన్న పొడు భూములకు పట్టాలు ఇవ్వాలని వినతి

### సిపిఐ ఎంఎల్ మాస్ లైన్




**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** సత్తుపల్లి మండలం గుడిపాడు గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు ఫారెస్ట్ అధికారులు ప్రభుత్వ ప్రోత్బలంతో పోడు భూముల ట్రెంచ్ తీయటాన్ని అడ్డుకున్న గిరిజన మహిళలపై దాడి చేసి గాయపరిచిన ఫారెస్ట్ అధికారులపై చర్యలు తీసుకోవాలని, గత ప్రభుత్వం పోడు భూములకు పట్టాలు ఇస్తామని చెప్పి సర్వే నిర్వహించి పట్టాలు ఇవ్వకుండా గిరిజనులను ఇబ్బంది పెడుతున్నారని వెంటనే పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించి మండల తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడి శరత్ మాట్లాడుతూ పోడు భూములలో గిరిజనులు సాగు చేసుకుని పంటలు పండిస్తున్న పంటలను ఫారెస్ట్ అధికారులు ధ్వంసం చేస్తున్నారని గత ప్రభుత్వంలో కూడా ప్రభుత్వం అండతో ఫారెస్ట్ అధికారులు పంటలు ధ్వంసం చేయటం జరిగిందని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గిరిజనులకు న్యాయం జరుగుతుందని భావించారని కానీ నేడు గత ప్రభుత్వం లాగానే ఫారెస్ట్ అధికారులను పోడుభూముల మీదికి పంపించి ట్రెంచ్ తియడం కోసం ప్రయత్నాలు జరుపుతున్నారని మంగళవారం జరిగిన ఫారెస్ట్ అధికారుల దాడిలో గిరిజన మహిళలపై ఇష్టం వచ్చినట్లుగా దుర్భషలాడుతూ, ట్రెంచ్ తీయటాన్ని అడ్డుకున్న మహిళలను తిడుతూ దాడి చేయడం జరిగిందని దాడిలో మహిళలను గాయపరచడం జరిగిందని అన్నారు. తక్షణమే గిరిజన మహిళలపై దాడికి పాల్పడిన ఫారెస్ట్ అధికారులపై చర్య తీసుకోవాలని పెండింగ్లో ఉన్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దుర్గ, శ్రీను,చెల్లమ్మ ఆదినారాయణ, రజిని, తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధ దంపతుల ఫిర్యాదు... బాధ్యత వహిస్తామన్న పిల్లలు

### ఆస్తి పంచుకున్నా... తల్లిదండ్రుల పట్ల నిర్లక్ష్యం

### పోలీస్ కౌన్సెలింగ్‌తో మారిన కుమారులు.

### తల్లిదండ్రుల సంరక్షణ తప్పనిసరి

### హెచ్చరించిన సిద్దిపేట 3 టౌన్ సీఐ లక్ష్మిబాబు



**సిద్ధిపేట, అక్షిత బ్యూరో:** సిద్ధిపేట జిల్లా కొండపాక మండలంలోని ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన నర్సయ్య, ఎల్లవ్వ దంపతులు తమ ముగ్గురు కుమారులపై 3 టౌన్ పోలీసులను ఆశ్రయించారు. వృద్ధా ప్యంలో తమ సంరక్షణ బాధ్యతలు నిర్వర్తించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.తమ జీవితాంతం కష్టపడి సంపాదించిన ఆస్తిని కుమా రులు యాదగిరి, కిష్టయ్య, దేవయ్యలకు సమానంగా పంచిపెట్టినప్ప టికీ, ఇటీవల వారు తల్లిదండ్రుల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు ఈ నెల 18న సిద్ధిపేట త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదు చేశారు. ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు వెంటనే స్పందించి, ముగ్గురు కుమారులు మరియు వారి భార్యలను స్టేషన్‌కు పిలిపించారు. ఇన్స్పెక్టర్ లక్ష్మీబాబు సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించి, వృద్ధ తల్లిదండ్రుల సంరక్షణ ప్రతి సంతానానికి తప్పనిసరి బాధ్యత అని స్పష్టం చేశారు. నిర్లక్ష్యం చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలీసుల కౌన్సెలింగ్ అనంతరం కుమారులు తమ తల్లిదండ్రులను ఇకపై బాధ్యతగా చూసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రతి నెల ఖర్చుల కోసం ఆర్థిక సహాయం అందించడంతో పాటు, ఆరోగ్య పరమైన అవసరాలు వచ్చినప్పుడు వెంటనే వైద్య సహాయం అందిస్తామని తెలిపారు. అలాగే, పోలీసులు ప్రతి 15 రోజులకు ఒక సారి గ్రామాన్ని సందర్శించి వృద్ధ దంపతుల పరిస్థితిని పరిశీలించ నున్నట్లు తెలిపారు. పోలీసుల జోక్యంతో సమస్య పరిష్కార దిశగా వెళ్లడంతో వృద్ధ దంపతులు సంతృప్తి వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

# విధుల పట్ల అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు





**రామన్నపేట, అక్షిత ప్రతినిధి:** విధుల పట్ల అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. బుధవారం రామన్నపేట మండల కేంద్రంలోని ఏరియా ఆసు పత్రిని అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఆసుపత్రిలోని ప్రతి విభాగాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ఆసుపత్రిలో వైద్యులు మరియు సిబ్బంది ఎంతమంది విధులు నిర్వహిస్తున్నా రని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకుని రిజిస్టర్లను చెక్ చేశారు. డాక్టర్లు, సిబ్బంది అందరూ సమయపాలన పాటించాలన్నారు. ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు.ప్రతిరోజు ఓ.పి.కి ఎంతమంది వస్తున్నా రని ఓ.పి రిజిస్టర్ ను పరిశీలించారు. అదనపు కలెక్టర్ ఆసుపత్రి ఆవరణలో తిరుగుతూ పేషంట్ల వద్దకు వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితులను గురించి అడిగి తెలుసుకున్నారు, వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండి మెరుగైన చికిత్సలు అందిస్తున్నారా అని ఆసుపత్రికి వచ్చిన పేషంట్లను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చిన గర్భిణీ స్త్రీలతో మాట్లాడుతూ డాక్టర్లు మంచిగా చూస్తున్నారా సమయానికి మందులు ఇస్తున్నారా , రక్త పరీక్షలు ప్రభుత్వ ఆసుపత్రిలోనే చేస్తున్నారా అని ఆరా తీశారు. ఆసుపత్రి పరిసర ప్రాంతాలను ప్రతిరోజు శుభ్ర పరచాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. శానిటేషన్ కాంట్రాక్టర్‌కి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. శానిటేషన్ సిబ్బంది సరిగా విధులకు హాజరు కావడం లేదని, వారి ఏజెన్సీని ఎందుకు కాన్సిల్ చేయలేదని అన్నారు.

**100% పన్నుల వసూళ్లు పూర్తి చేయాలి :** రామన్నపేట లోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామాల వారీగా పన్నుల వసూళ్ల పై అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్షిస్తూ ఇప్పటివరకు ఎంత మేరకు పన్నులు వసూలు అయ్యాయని, ఇంకా ఎంత వసూలు చేయాల్సి ఉందని ఆరా తీసి ఈ నెలాఖరులోగా నూరు శాతం పన్నులు వసూళ్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.

### పర్యావరణ పరిరక్షణలో మొక్కల పాత్ర కీలకం

రామన్నపేట లోని నర్సరీని సందర్శించి అక్కడ మొక్కల పెంపకం మరియు సంరక్షణను పరిశీలించారు. మొక్కలు పెట్టినవి పెరగకుండా చనిపోతే వాటి స్థానంలో కొత్త మొక్కలు నాటి వాటిని నీరు పోసి సంరక్షించాలన్నారు. ఆ మొక్కలను గ్రామాలలో నాటే కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. పర్యావరణ పరిరక్షణలో మొక్కల పెంపకం కీలక పాత్ర పోషిస్తుందని, ప్రతి ఒక్కరూ చెట్లను నాటడంతో పాటు వాటిని సంరక్షించాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ రాములు, ఎంపీ ఓ రవూఫ్ అలీ, ఏపీవో వెంకన్న, బిల్ కలెక్టర్లు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY



## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణను

# సమర్ధవంతంగా అమలు చేయాలి

### గ్రామా సభలు ఏర్పాటు చేయుటకు ప్రణాళికలు సిద్ధం చేయాలి : జిల్లా కలెక్టర్ దీపక్ తివారి

**వికారాబాద్: అక్షిత బ్యూరో:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టనున్న 99 రోజుల కార్యాచరణను సమర్ధవంతంగా, సమన్వయంతో అమలు చేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. బుధవారం వీడియో కాన్ఫరెన్సు హాలు నందు అదనపు కలెక్టర్ఉమా శంకర్ ప్రసాద్, ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరిలతో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,

ఏప్రిల్ 2 నుండి వివిధ అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు.




గ్రామ సభ మరియు మండల ,నియోజకవర్గ పరిదిలో సభలు ఏర్పాటు చేసే విధంగా ప్రణాళికలు సిద్దం చేయాలనీ అధికారులకు ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు, రేషన్ కార్డ్స్, ఇందిరమ్మ ఇండ్లు, వ్యవసాయం, సన్న బియ్యం బోనస్, రైతు భరోసా, రైతు భీమా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ పథకాలు ఇప్పటి వరకు ఎంత మంది లబ్ది దారులకు అందజేశారు, ఇంకా ఎంత మందికి ఇవ్వ వలసి ఉంది, ఆరోగ్యకరమైన ప్రారంభాలు, ఆశాజనకమైన భవిష్యత్తులు అంశంపై ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరాలు, వైద్య పరీక్షలు, గర్భిణీలు మరియు చిన్నారులకు ప్రత్యేక పర్యవేక్షణ, పోషకాహార అవగాహన కార్యక్రమాలు ఇప్పటి వరకు చేసిన వాటి పూర్తి సమాచారము తో లిస్టు సబ్మిట్ చేయాలనీ అధికారులకు ఆదేశించారు.ఈ సమావేశంలో ఆర్ డి ఓ వాసు చంద్ర, డి ఆర్ డి ఓ శ్రీనివాస్, సిపి ఓ వెంకటేశ్వర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సమృద్ధిగా పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ సరఫరా

### - డిఎస్ఓ బాల్ రాజ్

**నారాయణ పేట,అక్షిత ప్రతినిధి:** నారాయణపేట జిల్లా ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా ప్రస్తుతం జిల్లాలో 44 పెట్రోల్,డీజిల్ బంక్‌లు కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయి.జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారులు బుధవారం పెట్రోల్,డీజిల్ బంక్‌లను తనిఖీ చేయగా దాదాపు 75% బంక్‌లలో పెట్రోల్ ,డీజిల్ నిల్వలు సరిపడినంతగా ఉన్నట్లు గుర్తించారు.మిగతా 25% పెట్రోల్ బంక్ యజమానులు ఆయిల్ కంపెనీలకు డీడీలు చెల్లించి ఉండగా,ఆయిల్ ట్యాంకర్లు బుధవారం రాత్రిలోగా సంబంధిత బంక్‌లకు చేరుకుంటాయని యజమానులు అధికారులకు తెలిపారు.జిల్లాలోని వినియోగదారులకు పెట్రోల్, డీజిల్ సరఫరాలో ఎటువంటి అంతరాయం కలగకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా,ప్రస్తుతం జిల్లాలో 8 ఎల్పీజీ గ్యాస్ ఏజెన్సీలు ఉన్నాయి. జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారులు అన్ని ఎల్పీజీ ఏజెన్సీలను తనిఖీ చేయగా, అన్ని ఏజెన్సీలలో గ్యాస్ సిలిండర్లు సమృద్ధిగా అందుబాటులో



ఉన్నట్లు నిర్ధారించారు. గ్యాస్ వినియోగదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా జిల్లా యంత్రాంగం అన్ని అవసరమైన చర్యలు తీసుకుంటోందని జిల్లా పౌర సరఫరాల అధికారి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డీటీలు ఆనంద్, కాలప్ప, నాగరాజ్ తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వం,స్వచ్ఛంద సంస్థల సమన్వయంతోనే వెట్టి చాకిరికి విముక్తి

### యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఇన్స్పెక్టర్ శ్యామ్ సుందర్

**వరంగల్, అక్షిత బ్యూరో:** ప్రభుత్వము స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో వెట్టి చాకిరి మానవ అక్రమ రవాణా ను నిర్మూలించవచ్చని యాంటీ హ్యూమన్ ట్రాఫిక్ యూనిట్ ఇన్స్పెక్టర్ శ్యాంసుందర్ అన్నారు. బుధవారం ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో సుబేదారిలోని అసంత భవన్ సంస్థ డైరెక్టర్ సిస్టర్ సహాయ అధ్యక్షతన వరంగల్, హనుమకొండ, భూపాలపల్లి జిల్లా నుండి వ వచ్చిన ఎన్జీవోల ప్రతినిధులకు వెట్టిచాకిరి నిర్మూలన మానవ అక్రమ రవాణా నిర్మూలన అనే అంశం పైన శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.





ఈ శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఇన్స్పెక్టర్ శ్యాంసుందర్ మాట్లాడుతూ ఇంకా వెట్టిచాకిరి అనేది ఇటుక బట్టిలు దగ్గర కార్మిక సెక్టార్లో ఎక్కువగా ఉందని, ఇలా అక్రమ రవాణాకు గురైన వ్యక్తులు వెట్టిచాకిరిలో ఉండే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని కానీ దీని గుర్తించడానికి చట్టప్రకారము కొన్ని అంశాలను ఆధారం చేసుకుని గుర్తించాల్సిన బాధ్యత ప్రభుత్వాలది, ఎన్జీవోలదని సూచించారు.

సాధారణంగా కార్మికులను వేరే రాష్ట్రాల నుంచి తీసుకొచ్చి వారికి ఎక్కువగా జీతం ఆశ చూపుతారు గాని వారితోటి ఎక్కువగా పని గంటలు చేయించుకోవడం తక్కువ జీతం ఇవ్వడం అనేది నానుడిగా మారుతుందని కానీ దీని రిపోర్ట్ చేయడానికి అక్కడ ఉన్న కార్మికులు ముందుకు రారని తెలిపారు కాబట్టి ఎన్జీవో ప్రతినిధులు వర్క్ సైట్లల్లో పనిచేస్తున్న కార్మికుల పైన గ్రామాల నుంచి వలస వెళు తున్న కార్మికుల పైన ఒక నిఘా ఉంచి వారికి వారి హక్కుల పైన ముఖ్యంగా లేబర్ కోడ్ పైన అవగాహన కల్పిస్తే వారు వెట్టి చాకిరిలో ఉన్నారా లేదా తెలుసుకొని వారు అట్టి వ్యవస్థ నుంచి బయటపడడానికి అవకాశం ఉందని తెలిపారు .

కార్యక్రమంలో ముఖ్య రిసోర్స్ పర్సన్ గా ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ నుంచి డాక్టర్ ఆనంద్ ,ఐజక్ పాల్గొన్నారు.

వివిధ జిల్లాల నుంచి ఎన్జీవో ప్రతినిధులు పాల్గొనీ పెట్టి చాకిరి ,మానవ అక్రమ రవాణా నిర్మూలన కొరకు ఒక ప్రణాళికను రూపొందించారు.

ప్రణాళిక ప్రకారము నెట్వర్క్‌లో ఉన్న ఎన్జీవో ప్రతినిధులు మానవక్రమ రవాణా వెట్టిచాకిరి నిర్మూలన పైన పనిచేస్తామని అన్నారు.

కార్యక్రమంలో జే,జె,బి బోర్డు మెంబర్ డాక్టరు గోపికారాణి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డాక్టర్ సుధాకర్, సుజాత, డేవిడ్ ,మండల పరుష రాములు ,సంస్థ కోఆర్డినేటర్ బత్తుల కరుణ, ఎర్ర శ్రీకాంత్, ఇక్బాల్ పాషా.అజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# పదవి ఉన్న లేకున్నా పేదలకు అండగా ఉంటాం...

### ఈ ప్రాంత ప్రజలతో విడదీయలేని అనుబంధం..

### మాజీ ఎమ్మెల్సీ షారుఖ్ హుస్సేన్..

**దుబ్బాక అక్షిత ప్రతినిధి:** తనకు పదవి ఉన్న లేకున్నా ఈ ప్రాంత ప్రజలతో విడదీయలేని అనుబంధం ఉందని ప్రాణం ఉన్నంతవరకు ప్రజా సేవకు అంకితం అవుతామని మాజీ ఎమ్మెల్సీ షారుఖ్ హుస్సేన్ అన్నారు. బుధవారం సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల కేంద్రంలో

నూతనంగా గెలుపొందిన గ్రామ సర్పంచ్ మాసంపల్లి రాజును



శాలువాతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన

విలేకరులతో మాట్లాడుతూ తాను మొదట రాజకీయ ప్రవేశం చేసింది దుబ్బాక. అప్పటి దొమ్మాట నియోజకవర్గం నుంచి పోటీ చేశామన్నారు. అప్పటినుంచి నేటి వరకు పదవి ఉన్న లేకున్నా నిరంతరం ప్రజల మధ్యనే ఉంటూ ప్రజాసేవకే అంకితమైనట్లు స్పష్టం చేశారు. పేదలకు ఎలాంటి ఆపద వచ్చిన అండగా ఉంటామని. గత ప్రభుత్వం హాయంలో పేదలను అన్ని రంగాల్లో ఆదుకున్నామని. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన అనేక అభివృద్ధి సంక్షేమ ఫలాలు పేదలకు అందించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. నియోజకవర్గ ప్రజల అభ్యున్నతి కోసం తాము దాతల సహకారంతో ప్రజలకు అనేక రకాల అవసరమైన మౌలిక వసతులను కల్పించామని పేర్కొన్నారు. కుల మతాలకు అతీతంగా. పార్టీలకు అతీతంగా తాను అందరివాడిలా ప్రజల మధ్యన ఉంటూ కార్యకర్తల కష్టసుఖాల్లో పాలుపంచుకున్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ప్రతి మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో నిరుపేదలకు అనేక రకాల సేవలను అందించామని. భవిష్యత్తులో కూడా మరిన్ని సేవ కార్యక్రమాలు చేపడుతూ ముందుకు సాగుతామని చెప్పారు. ఇప్పుడు ఎన్నికలు లేవని. అయినప్పటికీ తాము పదవులు ఆశించడం లేదని. పేదల సంక్షేమ ధ్యేయంగా ముందుకు సాగుతూ నిరంతరం ప్రజల మధ్యన ఉండి అండగా ఉంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చింత కింది మంజూరు, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## “సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడం ఆటో డ్రైవర్ల ప్రధాన బాధ్యత”

### - వరంగల్ సిపి

**వరంగల్, అక్షిత బ్యూరో:** ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడం ఆటో డ్రైవర్ల ప్రధాన బాధ్యత అని,వరంగల్ కమిషనరేట్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణతో పాటు ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని వరంగల్ పోలీస్ కమిషనర్ వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు.



రోడ్డు ప్రమాదాలను నివారణకై రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చర్యలలో భాగంగా, “ఆరైవ్ అలైవ్” కార్యక్రమాన్ని నేటి నుండి ఈ నెల 31వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా బుదవారం కాజీపేట రైల్వే ఆడిటోరియంలో వరంగల్ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని, అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్ వలన జరిగే ప్రమాదాలను నివారించాలని సూచించారు. ప్రయాణికుల ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకొని వాహనం నడపాలని, మితిమీరిన ప్రయాణికులను ఎక్కించ కూడదని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీస్ అధికారులు ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతపై ముఖ్యమైన సూచనలు అందించారు. ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం, జీబ్రా క్రాసింగ్ వద్ద జాగ్రత్తలు తీసుకోవడం, హెల్మెట్ సీట్ బెల్ట్ వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆటో డ్రైవర్లు రోడ్డు భద్రతపై తమ బాధ్యతను గుర్తించి, నిబంధనలు పాటిస్తామని ఆటో డ్రైవర్లు ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డిసిపి దార కవిత, ట్రాఫిక్ అదనపు డీసీపీ ప్రభాకర్ రావు, ట్రాఫిక్ కాజీపేట ఏసీపీలో సత్యనారా యణ, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.